# లోకోపకారం

—'ఆర్వీయ'

చాలామంది నాతో అన్నారు: "బ్రతికి వున్నందుకు సార్థకం లోకోపకారం చెయ్యడం. అలా చెయ్యలేనప్పుడు లోకాపకారమైనా అద్వా చెయ్యడం. రెండూకూడా చెయ్యలేనివాడు వ్యర్థుడూ, అనామకుడూ!" అని!

నాకు లోకాపకారం చెయ్యడం చేత కాదు. అందుచేత లోకోపకారానికి పూనుకున్నాను. చేసిన పాపం చెప్తే పోతుందంటారు. కాబట్టి నేను చేసిన ఘన కార్యాన్ని మనవి చేస్తాను.

అన్యాయమంటే సుతరామూ నాకు గిట్టదు. అన్యాయాన్ని ఎదిరించడానికి ఎంత దూరమేనా వెళ్లాలి ... ఎంతకేనా తెగించాలి.... అనుకునే బుద్ధిహీనులలో నేనొక్కణ్ణి! ఈ ఉపోద్ఘాతం చాలనుకుంటాను.

మా ఆఫీసులో ప్రశాంతమూర్తి అనే గుమాస్తా వుండేవాడు. పేరుకితగ్గ నడవడి గలవాడు. అతనికి అర్జునుడికి వున్నట్టు కొన్ని బిరుదనామాలుకూడా వున్నాయి: శాంతాకారం—అనంత శయనం—ఏమి గాభం—వెంకటేశం—అని మా ఆఫీసు గుమాస్తాలు ముహూర్తమేనా చూడకుండా అతనికి ఈ పేర్లు తగిలించారు. ఎవ్వరేమన్నా సరే—నిర్వికార నిరంజన నిర్గుణ నిర్లక్ష్యంతో—మానాభిమానాలు, దూషణ భూషణలు దేహానికిగాని ఆత్మకిగాని అంటవలవు—అన్న బ్రహ్మసూత్ర భాష్యానికి లక్ష్యప్రాయంగా మానావమానాల్ని చిరునవ్వుతో స్వీకరిస్తూ తిరుగుతూండేవాడు.

అతను చాలా అమాయకుడు. ఎవరినీ తానేమో! మిగిలినవాళ్లల్లో చాలామంది పని ఎగ్గొట్టేవారు. కాని ఆఫీసరు పల్లెత్తు మాట అనేవాడు కాదు. వాళ్లమీద కోపంతో ప్రశాంతమూర్తిమీద ఏదో ఒక సాకుతో ఒంటికాలిమీద లేచి మండిపడేవాడు! అలా అన్యాయంగా తిట్టినప్పటికీ నిష్కామ యోగి కనుక కిక్కురుమనకుండా భరించేవాడు. నాకు మహా కష్టంగా వుండేది. "అలా వూరుకుంటావేమిటయ్యా?" అని అడిగితే చిరునవ్వే సమాధానం! ఇతని మీద, ఇతన్ని అంటున్న ఆఫీసరుమీద నాకు మహాకోపంగా వుండేది. ఇతనిమీద కోపం ఎందుకయ్యా అంటే—అన్యాయాన్ని ప్రతిఘటించకపోవడం అన్యాయానికి చేయూత ఇవ్వడమేనని నాయొక్క స్వకీయా అమూల్యాభిప్రాయం.

తరువాత తోటి గుమాస్తాలకు చెప్పి చూశాను. "మనం అందరం వెళ్ళి ఆ ఆఫీసరు మహాశయుణ్ణి మందలిద్దాం. మన తోటి గుమాస్తాని మన ఎదురుగుండానే అకారణంగా, అన్యాయంగా, అనాలోచితంగా నానా దుర్భాషలాడుతూ వుంటే—మనం చేతులు ముడుచుకుని కూర్చోవలసిందేనా? దీనికి ప్రతిక్రియ లేనేలేదా? లెండి. అతన్ని తిడితే ఒకటీ—మనల్ని తిడితే ఒకటీనా? మనం ధైర్యస్థైర్యాలతో ఈ అన్యాయాన్ని ఎదుర్కోవాలి"—అని శతపోరేను.

కాని, ఫలితం శూన్యం. "దార్లోవున్న కొర్రతీసి ఒంట్లో దిగ్గొట్టుకునే ఈరుడివీ దీరుడివీ ఇక్కమాక్కుడివీ మావేం కనగాగు

హేళన చెయ్యకపోలేదు.

"నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు? నా ఇచ్ఛయేగాక నాకేటి వెఱపు?" అని ఆలోచించి "మానవ సేవయే మాధవసేవ" అని నడుం కట్టేను.

ఆరోజు సాయంకాలం అయిదు గంటలయింది. అంతమంది నాన్‌గెజిటెడ్ ఆఫీసర్లమూ ఇళ్ళకి పోవడానికి సర్దుకుంటున్నాము....

అంతలో, ఆఫీసరుగారి ప్రయివేటు గదిలోంచి పెడబొబ్బలు వినపడ్డాయి. మా ఆఫీసరుగారున్నారే — వారు ఆందరు మానవమాత్రులలాగా మాట్లాడరు. అంచేత ప్రతీదానికీ గావుకేకలు వేస్తుంటారు. ఆయన మృదుమధురంగా గాని, అధవా మెల్లగాగాని మాట్లాడడం మేమెవరమూ కనీ విని ఎరగని సంగతి.

"నాన్సెన్స్! ఇదా సమయం? డామిట్! అవతల టెన్నిసుకి వేళయిపోతూంది. మిసెస్ పటీరావు నాకోసం కాచుకుని కూర్చుంటుంది. బ్లడీ ఫూల్? ఇంక్రిమెంటట! ఇంక్రిమెంట్!! గెటవుట్!" అని కేకలూ, వెంటనే ఆఫీసరుగారు టెన్నిస్ రేకెట్‌తో ఇవతలకు రావడం, మోటార్ సైకిలెక్కి రివ్వున వేంచెయ్యడం .... రెప్పపాటు కాలంలో జరిగేయి.

నాకు వళ్లు ఉడుకెత్తింది. ప్రశాంతమూర్తిని చూసి "ఏమిటీ ఆఘాయిత్యం? ఏం జరిగింది?" అన్నాను.

"రెండు సంవత్సరాలయి ఇంక్రిమెంటు రాకుండా చేస్తున్నాడు. దాని గురించి విజ్ఞప్తి చేసుకుంటూ వుండగా ఆయనకి ఆగ్రహం కలిగింది. ఇదంతా నా కర్మ!" అని తల మొత్తుకున్నాడు.

ఇది చూసి నాకు తల కొట్టేసినంత పనయింది. ఎలాగైనా ఈ ఆఫీసరుకి బుద్ధి చెప్పి, ఈ ప్రశాంతమూర్తిని నిరంతర యమయాతననుంచి రక్షించాలన్న దృఢ సంకల్పం కలిగింది .... ఇంతట్లో మా ఆఫీసరు పై అధికారి మా ఆఫీసు ఇన్‌స్పెక్షనుకి వచ్చేరు. ఆ సమయంలో — ఈ ఆఫీసరుగారు మా గుమాస్తాలమీద — ముఖ్యంగా ప్రశాంతమూర్తిమీద జరుపుతున్న అత్యాచార వివరాలతో ఒక చిన్న విన్నపాన్ని అందించాను. అంతే!

వారం రోజుల తర్వాత పై ఆఫీసు నుంచి కాగితం వచ్చింది. సారాంశం: నాకు ఆ వూరి నించి మరో చిన్న వూరికి బదిలీ చేసేరు. కారణం: ఆఫీసరువారి మీద బుజావుకాని అసత్య—అన్యాయారోపణలు చెయ్యడం—ట! ఇకముందు ఇలాంటివి చేస్తే వుద్యోగం వూడిపోవచ్చుట'—నాకేమీ పాలుపోలేదు.

తత్‌క్షణమే పై ఆఫీసరు వారిని కలుసుకుని, "ఏమండీ సార్! నా ఆరోపణలు బుజావు కాలేదన్నారు. నా తోటి గుమాస్తాలను ఎంక్వయిర్ చెయ్యకుండా బుజావు కాలేదంటే ఎలాగు సార్?!" అని మొర పెట్టుకున్నాను.

వారు వెంటనే డ్రాయరు లోంచి ఒక కాగితం తీసి నా చేతిలో పెట్టేరు. ఆ కాగితం చూడగానే నా కళ్ళు బైర్లు కమ్మేయి.

మా ఆఫీసరుగారు బహు ఉత్తములు. ప్రశాంతులు. సమర్థులు. ఆయన నన్ను

శిట్టశం శుద్ధాబద్ధం. పనిలో లోటుపాటు లుంటే బహా సున్నితంగా మందలించే వారు. ఆయన తండ్రిలాంటివారు. తప్పు చేసిన పిల్లల్ని తండ్రి ప్రేమతో మంద లించినట్లే నన్ను వారు మందలించేవారు. ఈ ఫిర్యాదు చేసిన అసామీ పని ఎగ్గొట్టే బుద్ధిమంతులకు రింగు లీడరు మా ఆఫీ సరు గారికి ఇతని పనులు గిట్టక, నింద లిస్తూ వచ్చినందువల్ల కలిగిన కావేషతో ఇట్టి యోగ్యులైన ఆఫీసరు మీద ఇట్టి తలాతోకా లేని అవక తవక ఆరోపణలు చేసినాడు. పైగా ఇందులో నా పేరు రచ్చకీడ్వడం చాలా శోచనీయం.. ''

ఇది ప్రశాంతమూర్తి స్వహస్తాలతో రాసిచ్చిన స్టేట్‌మెంట్. ఇంకా చదివేను.

''..ఇతనికి ఆఫీసర్లు మీద తిరగ బడడం మొదటినుంచీ అలవాటే! ఇదివర కొకసారి ఒక ఆఫీసరు వారి మీద పైళ్ళి వీరి ఉద్యోగం వూడినంత వరకూ తెచ్చుకోవడం జరిగింది. ఆ విషయం పెర్సనల్ ఫైల్ చూస్తే విశదం అవు తుంది...!''

నాకు మూర్ఛ వచ్చినంత పనయింది. వెనక్కి తిరిగి చూడకుండా ఇంటికి వెళ్ళి పోయాను. వెళ్తూనే ప్రశాంతమూర్తి దగ్గరికి వెళ్ళి ''ఏమిటయ్యా. అవాకులూ-చెవాకులూ స్టేటుమెంటు రాసిచ్చేవు! డబ్బిచ్చి తద్దినం కొనుక్కున్నట్టు, కొరివితో తల గోక్కున్నట్టూ అయింది నా పని. పుణ్యానికి వెళ్తే మొసలి ఎత్తుకు పోయిం దట! బాగానే చేశావు..!'' అని ఉద్రే కంతో ఏమేమో కేకలు వేశాను.

అంతా విని, ''శాంతం భూషణం! ఆఫీసర్లతో తగువులు పడి ఎన్నాళ్ళు ఉద్యోగం చేస్తాం?'' అన్నాడు నెమ్మదిగా ప్రశాంతమూర్తి.

''మరి, మొదటే ఆ మాట ఏడుస్తే గ్రంథం ఇంతవరకూ రానిచ్చేవాణ్ణా? ఈ. తల గొరుగుట; తల తరుగుట కన్న తుచ్ఛతరము మహాత్మా!'' అని ఏడుపు మొహం పెట్టేను.

'నేను నీతో ఎన్నడేనా అడక్కుండా కష్టసుఖాలు చెప్పుకోవడం గాని, నిన్ను సాయం చెయ్యమని అర్థించడం గాని చేశానా? పిలవని పేరంటంగా నీవై వచ్చి ఇందులో దూరి ఇరుక్కున్నావు. నన్ను నిందించడం అసందర్భం!' అని ప్రశాం తంగా సెలవిచ్చాడు ప్రశాంతమూర్తి.

నాకు తల తిరిగిపోయింది. పుండు మీద కారంలాగా—గోరుచుట్టుమీద రోకటి పోటులా గా ఫీలయ్యేను. బుద్ధి పనిచెయ్య డం మానేసి బైఠాయించింది. కాళ్ళు మాత్రం ఇంటికి దారితీశాయి. ఎలా వెళ్ళానో నాకే తెలీదు. త్రోవలో తోటి గుమాస్తాల పళ్ళికిలింపులూ, పకపకలూ, వికవికలూ లీల మాత్రంగా గోచరించాయి.

ఏం చేస్తాం? శని ప్రభావం! నా ప్రారబ్ధం!—అని మనస్సు సమాధానపరచు కొని, అవతలివాడు అర్థించి, అల్లల్లాడి పోతేనే గాని సహాయానికి పూనుకో కూడదు — అని గట్టిగా నిర్ణయించు కున్నాను.

ఆరునెలలు సిక్కు-రిపోర్టు చేసి ఇంట్లో కూర్చున్నాను. ఈలోగా ఆఫీసర్లు మార డం, నా బదిలీ ఆర్డర్ పీఠ్ల కారి, రద్దు కావడం జరిగింది!